# Briefing on COVID-19 related issues for Heads of Diplomatic Missions and International Organizations in New Delhi

November 06, 2020

## న్యూఢిల్లీలోని దౌత్యపరమైన మిషన్లు మరియు అంతర్జాతీయ సంస్థల అధిపతులకు కోవిడ్-19కు సంబంధించిన అంశాలపై సమాచార వెల్లడి

నవంబర్ 06, 2020

1. న్యూఢిల్లీలో ఉన్న దౌత్యపరమైన మిషన్లు మరియు అంతర్జాతీయ సంస్థల అధిపతులకు 6 నవంబర్ 2020న కోవిడ్-19కు సంబంధించిన అంశాలపై సమాచార వెల్లడి (బ్రీఫింగ్) సమావేశాన్ని విదేశీ వ్యవహారాల శాఖ (ఎంఈఏ) నిర్వహించింది. ఈ బ్రీఫింగ్‌లో దౌత్య మిషన్లు మరియు అంతర్జాతీయ సంస్థలకు చెందిన 190 మంది అధిపతులు అలాగే వాటి ప్రతినిధులు పాల్గొన్నారు.

2. మార్చి 2020 నుంచి, కోవిడ్-19పై మా ఉమ్మడి పోరులో భాగంగా భారత్ తన భాగస్వామ్య దేశాలతో కలిసి ఔషధాలు, రోగ నిర్ధారణ పరీక్షల కిట్లు మరియు పరికరాల సరఫరాతో పాటు పరీక్షలు అలాగే కేస్ మేనేజ్‌మెంట్ కోసం ఆన్‌లైన్‌లో శిక్షణ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాల్లో చురుగ్గా చర్యలు చేపడుతోంది. వ్యాక్సిన్ అభివృద్ధి కార్యక్రమం పురోగతి చెందుతుండటంతో, వైద్యపరమైన పరీక్షల (క్లినికల్ ట్రయల్స్)పై పొరుగు దేశాలకు శిక్షణ కార్యక్రమాలను కూడా భారత్ నిర్వహించింది. దీనిలో 8 దేశాలకు చెందిన 90 మంది నిపుణులు పాల్గొన్నారు. ఈ సహకార కార్యక్రమాలను పొరుగుదేశాలతో పాటు ఆసక్తి కలిగిన ఇతర దేశాలకు కూడా విస్తరించేందుకు మేం సంసిద్ధంగా ఉన్నాం.

3. ఈ రోజు జరిగిన బ్రీఫింగ్‌లో పాల్గొన్నవారికి నీతి ఆయోగ్ సభ్యుడు డా. వినోద్ కె. పాల్; భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు ప్రొఫెసర్ కె. విజయ్ రాఘవన్; ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్; బయోటెక్నాలజీ శాఖ కార్యదర్శి డా. రేణు దేశాయ్; సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ అశుతోష్ శర్మ; కౌన్సిల్

ఫర్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డా. శేఖర్ మాండే; మరియు ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖకు చెందిన ఇ-గవర్నెన్స్ విభాగం ప్రెసిడెంట్, సీఈఓ శ్రీ అభిషేక్ సింగ్‌లు సమాచారాన్ని వెల్లడించారు. ఈ సమావేశానికి విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా కూడా హాజరయ్యారు.

4 కోవిడ్-19ను ఎదుర్కోవడంలో భారత్ చేపడుతున్న చర్యలు, తన వ్యాక్సిన్ అభివృద్ధి కార్యక్రమం, వ్యాక్సిన్ పంపిణీ వ్యవస్థకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ అలాగే సంబంధిత అంశాలు మరియు అంతర్జాతీయ సహకారం గురించిన సమాచారాన్ని ఈ బ్రీఫింగ్‌లో పాల్గొన్నవారికి తెలియజేశారు. దౌత్య మిషన్లు మరియు అంతర్జాతీయ సంస్థలకు చెందిన అధిపతులు పుణెలో పర్యటించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎంఈఏ వెల్లడించింది. కోవిడ్-19కు సంబంధించిన పరిశోధన మరియు వ్యాక్సిన్ అభివృద్ధి కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్న సంస్థలను అక్కడ వారు సందర్శించవచ్చని తెలిపింది.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 06, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.